క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

కోడేరు: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో మిగిలిన 6, 7, 8 తరగతుల ప్రవేశం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అదే విధంగా ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీలో విభాగాల్లో మిగిలిన సీట్లను భర్తీ చేయనునట్లు పేర్కొన్నారు. కళాశాలల ప్రవేశం కోసం ఆసక్తిగల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈనెల 16 వరకు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

ఆలయ అభివృద్ధికి రూ.1,00,116 విరాళం



దోమలపెంట: స్థానిక భక్త మార్కండేయ శివాలయం అభివృద్ధి కోసం గ్రామస్తుడు కటకం వెంకటేష్ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రూ.1,00,116లు శుక్రవారం ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు దాత వెంకటేష్‌ను ఘనంగా సన్మానించారు.

మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు

నాగర్‌కర్నూల్ క్రైం: మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్‌ఐ కల్యాణ్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో వాహనాలను నడుపుతున్న మైనర్లను పట్టుకొని వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇస్తే చట్టపరంగా జైలుశిక్ష ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్‌ఐ తిరుపతయ్య, హోంగార్డు యాదయ్య ఉన్నారు.

ఓటరు నమోదు చేసుకోవాలి

కోడేరు: 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు నమోదు చేసుకోవాలని ఇన్‌చార్జ్ తహసీల్దార్ జయలక్ష్మి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 2, 3 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లే పేర్కొన్నారు. అదే విధంగా మార్పులు, చేర్పుల కోసం ఫామ్7, 8లో పూర్తి వివరాలు నమోదు చేసి బీఎల్‌ఓలకు అందజేయాల వివరించారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పోషకాలతో ఆరోగ్యం

తాడూరు: ప్రతి రోజు పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటామని ఎంపీడీఓ గంగామోహన్ అన్నారు. శుక్రవారం మండలంలోని పాల్కూరు, గుట్టలపల్లి గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో లబ్ధిదారులకు గుడ్లను పంపిణీ చేశారు. చిన్నారుల ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అంగన్‌వాడీ టీచర్లు సూచించారు. అదేవిధంగా గర్భిణులు, బాలింతలకు పోషకాలపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో బాలింతలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్‌లు పాల్గొన్నారు.

మత్స్యశాఖ కమిటీ ఎన్నిక

వెల్దండ: మండలంలోని కొట్రలో మత్స్యశాఖ గ్రామ కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మత్స్యశాఖ అధ్యక్షుడిగా మల్లేష్, ఉపాధ్యక్షుడిగా వెంకటయ్య, కార్యదర్శి ఆంజనేయులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి ముక్తాధిన్ ఎన్నికైన వారికి నియమాక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు నిరంజన్, కొండల్, బాలకృష్ణ, జంగయ్య, యాదయ్య, మల్లేష్, ముదిరాజ్ సంఘం నాయకులు సత్యనారాయణ, కృష్ణయ్య, వెంకటయ్య, శివయ్య, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

ఆర్‌టీసీ బస్సు ప్రయాణం సురక్షితం

పెద్దకొత్తపల్లి: ఆర్‌టీసీ బస్సు ప్రయాణం సురక్షితమని కొల్లాపూర్ ఆర్‌టీసీ డిపో మేనేజర్ రాజేష్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ప్రయాణికులతో ఆయన మాట్లాడారు. ప్రైవేటు వాహనాలలో ప్రయాణించొద్దని సూచించారు. అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేశామని వివరించారు.

కాంగ్రెస్‌లో చేరిక

కందనూలు: తిమ్మాజిపేట మండలానికి చెందిన సుమారు 100 మంది బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కూచుకుళ్ల రాజేష్ రెడ్డి సమక్షంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

నర్సంపల్లిలో 'మేరా మట్టి మేరా దేశ్'

ఊర్కొండ: మండలంలోని నర్సంపల్లి పంచాయతీలో మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్ అధ్యక్షుడు కొమ్మగోని బాలస్వామి గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటి నుంచి మట్టిని సేకరించి పార్లమెంట్ పరిధిలో అమరుల స్తూపం నిర్మిస్తారని పేర్కొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య కృష్ణగౌడ్, శేఖర్ రెడ్డి నర్సిరెడ్డి, నిరంజన్ గౌడ్, పరశురాములు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు అండగా ప్రభుత్వం



నియామక పత్రాలు అందుకున్న కార్యదర్శులతో ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి

కొల్లాపూర్: బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఉద్యోగులకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు శుక్రవారం ఆయన అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్‌తో కలిసి నియామకపు పత్రాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ పురోగతిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర మరిచిపోలేదమన్నారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, నాయకులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

పట్టణంలోని 12వ వార్డులో ఇటీవల కంసలి రామ్మూర్తి అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి శుక్రవారం బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట నాయకులు నరేందర్‌రెడ్డి, ఎల్లగౌడ్, బండల వెంకటస్వామి తదితరులున్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

కోడేరు: మండలంలోని నార్యనాయక్ తండా, మూలమడత తండాకు చెందిన 50 మంది వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో హైదరాబాద్‌లో శుక్రవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొల్లాపూర్ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి వివిధ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు.

ఉపాధ్యాయుల నిరసన



నాగర్‌కర్నూల్‌లో నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

నాగర్‌కర్నూల్‌రూరల్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. 2004 సెప్టెంబర్ నుంచి అమలు చేస్తున్న సీపీఎస్ విధానంతో ఉద్యోగ, ఉపాధ్యాయులకు నష్టపోతున్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నాయకులు మధుసూదన్, శ్రీనివాస్‌గౌడ్, హరికృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

ఉప్పునుంతల: మండలంలోని కొరటికల్, ఉప్పునుంతల బాలుర, బాలికల ప్రాథమిక, తదితర పాఠశాలల్లో పెన్షన్ విద్రోహ దినాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. సీపీఎస్‌ను రద్దుచేయాలని తపస్ జిల్లా కార్యదర్శి శేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ సరస్వతికి వినతిపత్రం అందజేశారు. పీఆర్‌టీయూ జిల్లా నాయకులు ఎండీ బురాన్, హెచ్‌ఎంలు లక్ష్మీనారాయణ, లక్ష్మయ్య, ఉపాధ్యాయులు వెంకటేష్, బాలమణి పాల్గొన్నారు.

తాడూరు: ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం తాపస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ ప్రమీలకు వినతిపత్రం అందజేశారు. ఐక్య ఉపాధ్యాయ జాక్టో ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో తాపస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు, పాల్గొన్నారు.

తెలకపల్లి: టీపీఎస్ తాపస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు శుక్రవారం సీపీఎస్ విద్రోహ దినంగా పాటించారు. మధ్యాహ్న భోజనం సమయంలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ మురళీమోహన్‌కు వినతి పత్రం అందజేశారు. వెంకట్‌రెడ్డి, విజయ్‌రెడ్డి, సతీష్‌కుమార్, మల్లేష్, విజయ్‌భాస్కర్, ఉన్నారు.

వెల్దండ: పీఆర్‌టీయూటీఎస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. వెంకట్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, రవీందర్‌గౌడ్, సైదులు, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనాథ్, ప్రశాంత్, శోభన్‌బాబు, లక్ష్మణ్, ఖాజా, లక్ష్మి, ఆంజనేయులు, నారాయణరావు, భాస్కర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఆటో, బైక్ ఢీ: ఒకరికి గాయాలు

అచ్చంపేట రూరల్: ఎదురెదురుగా ఆటో, బైక్ ఢీకొని ఒకరికి గాయాలైన ఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్‌ఐ శేఖర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కేశ్యతండాకు చెందిన హన్మంత్ ద్విచక్రవాహనంపై మండల కేంద్రానికి వెళ్లాడు. పనులు ముగించుకుని రాత్రి ఇంటికి తిరిగి వస్తుండగా ఐనోల్ గ్రామ సమీపంలో ఎదురుగా వచ్చిన ఆటో బైక్‌ను ఢీకొన్నది. ఈ ఘటనలో బైక్‌పై ఉన్న హన్మంత్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు అచ్చంపేట ప్రభుత్వం ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం వెల్దండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. బాధితుడి కుమార్తె శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆటో డ్రైవర్ మోత్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిద్దాపూర్ ఎస్‌ఐ శేఖర్‌గౌడ్ తెలిపారు.

రూ.60 వేల నగదు చోరీ

నాగర్‌కర్నూల్ క్రైం: జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ట్రాన్స్‌పోర్టు కంపెనీలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన సంఘటన గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. బాధితుడి కథనం ప్రకారం.. ప్రైవేటు ట్రాన్స్‌పోర్టుకంపెనీలో గుర్తుతెలియని వ్యక్తులు షెట్టర్ తాళాలు విరగొట్టి అందులోకి ప్రవేశించి కౌంటర్‌లో ఉన్న రూ.60వేలు చోరీ చేశారు. శుక్రవారం ఉదయం వచ్చిన బాధితుడు చోరీ జరిగినట్లు గుర్తించి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ మహేందర్ తెలిపారు.

చోరీపై కేసు నమోదు

వెల్దండ: మండలంలోని పెద్దాపూర్‌లో జరిగిన చోరీపై శుక్రవారం బాధితురాలి బొల్లంపల్లి లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ శ్రీనివాస్ తెలిపారు. ఎస్‌ఐ వివరాల ప్రకారం గ్రామానికి చెందిన లక్ష్మమ్మ గత నెల 30వ తేదీన ఇంటికి తాళం వేసి హైదరాబాదులోని సోదరుడు ఇంటికి రాఖీ కట్టేందుకు వెళ్లింది. గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం ధ్వంసం చేసి బీరువాల్లోని 50 తులాల కడియాలు, అరతులం చెవి కమ్మలు ఎత్తుకెళ్లారు. అదే విధంగా పద్మమ్మ ఇంట్లో 20 తులాల వెండి, విజయమ్మ నివాసంలో 15 తులాల వెండి చోరీకి గురైనట్లు పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వివరించారు.

హామీలు నెరవేరిస్తే బీఆర్‌ఎస్‌కు మద్దతు



వెల్దండ: కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఇచ్చిన హామీలను నెరవేరిస్తే బీఆర్‌ఎస్‌కు మద్దతు ఇస్తామని వెల్దండ సింగిల్‌విండో వైస్ చైర్మన్ సంజీవ్‌కుమార్‌యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వెల్దండ మండలంలోని కుప్పగండ్ల రెవెన్యూ శివారుల్లో 1860 ఎకరాల ఓఆర్సీ భూములకు పట్టాలను ఇస్తామని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ హామీ ఇచ్చినా ఇప్పటి వరకు నెరవేర్చలేదన్నారు. కల్వకుర్తిలో 100 పడకల ఆస్పత్రి, ఆమనగల్లు పట్టణంలో 50 పడకల ఆస్పత్రుల నిర్మాణాలు చేపట్టలేదని తెలిపారు. జంగయ్య యాదవ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

మోసం చేసిన వారిని తరిమికొట్టాలి



కోడేరు: కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేగా గెలిచి పార్టీని మోసం చేసి బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన వారిని గ్రామాల్లో తిరగకుండా తరిమికొట్టాలని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం కోడేరు మండలంలోని ఎత్తంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్‌రావు, ఎంపీటీసీ శ్రీనివాసులు, ఎన్వీ ఫౌండేషన్ చైర్మన్ నక్క వేణుగోపాల్‌యాదవ్ పాల్గొన్నారు.

డీఎస్పీ ఆకస్మిక తనిఖీ

వెల్దండ: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ కల్వకుర్తి డీఎస్పీ పార్థసారథి శుక్రవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. ఎన్నికల దృష్ట్యా శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టిసారించాలని సిబ్బందికి సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట వెల్దండ సీఐ సోమనర్సయ్య, ఎస్‌ఐ శ్రీనివాస్ ఉన్నారు.

నియోజకవర్గ అధ్యక్షుడిగా జంగయ్యచారి

పెద్దకొత్తపల్లి: కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఐఎన్‌యూసీ నియోజకవర్గ జంగయ్యచారిని నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని జంగయ్యచారి పేర్కొన్నారు. ఆయన ఎంపికపై పాపిరెడ్డి, శివ, ఫరీదు, బాలపీర్ హర్షం వ్యక్తం చేశారు.

దుస్తుల పంపిణీ

అచ్చంపేట రూరల్: పట్టణంలోని వనవాసీ సేవా ప్రకల్ప బాలుర హాస్టల్ విద్యార్థులకు శుక్రవారం హైదరాబాద్‌కు చెందిన అనకాలి వరలక్ష్మి రూ. 25 వేల విలువైన దుస్తులు, లంచ్ బాక్సులు, వాటర్ బాటిళ్లు, స్లిప్పర్లు, క్వింటాలు బియ్యం అందజేశారు. వైస్ ప్రిన్సిపాల్ క్రాంతికుమార్, మురళి, రాజేందర్, రమేష్ పాల్గొన్నారు.



ఆర్డీఓకు వినతి

కల్వకుర్తిరూరల్: బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అయ్యిందని ఆరోపిస్తూ టీడీపీ నియోజకవర్గ నాయకుడు రాజుగౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్డీఓ శ్రీనునాయక్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో దేవేందర్ యాదవ్, శ్రీరాం, అంజన్న తదితరులు పాల్గొన్నారు.

గద్దర్ సంస్మరణ సభ కరపత్రాల ఆవిష్కరణ



అమ్రాబాద్: మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ప్రజాయుద్ధనౌక గద్దర్ సంస్మరణ సభకు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నల్లమల యూరేనియం తవ్వకాల వ్యతిరేక జేఏసీ కన్వీనర్ నాసరయ్య మాట్లాడుతూ ఈ నెల 13న బుధవారం అచ్చంపేట పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద గద్దర్ సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో హరినారాయణగౌడ్, లింగం, నిరంజన్, వెంకటయ్య,వివిధ పార్టీలు, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ గెలుపు ఖాయం

మన్ననూర్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అచ్చంపేటలో ఎమ్మెల్యేగా గువ్వల బాలరాజు గెలవడం ఖాయమని అమ్రాబాద్ బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మన్ననూర్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా నాయకుడు చెన్నకేశవులు, సర్పంచ్ శ్రీరాం, నాయకులు శ్రీనివాసులు, నరేష్, నిరంజన్, సతీష్, రాజు, రవి, షాజన్, హాతీరాం, రాము పాల్గొన్నారు.

ఎస్సీ సెల్ అధ్యక్షుల నియామకం

కొల్లాపూర్: కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులను డీసీసీ నియమించింది. మండల అధ్యక్షులుగా రాము, పట్టణ అధ్యక్షులుగా చింతకుంట మధులను నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇన్‌చార్జ్ పీవీ.మోహన్, డీసీసీ అధ్యక్షుడు వంశీకృష్ణ ఉత్తర్వులు అందజేశారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్



తెలకపల్లి: క్రీడలతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎంఈఓ చంద్రుడు అన్నారు. శుక్రవారం మండల కేంద్రల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో పీఈటీలు లక్ష్మణ్, గోరెట్ల శ్రీను, లక్ష్మీపతి, వెంకటేష్, భాస్కర్, నరేందర్, సరస్వతి, పాఠశాల చైర్మన్ ప్రకాష్, పాండు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఇంటింటి ప్రచారం



తెలకపల్లి: మండలంలోని గౌతంపల్లి, గట్టురావిపాకుల గ్రామాల్లో పల్లెపల్లెకు బీజేపీ ఇంటింటికి దిలీపన్న కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు అసెంబ్లీ ఇన్‌చార్జ్ దిలీపాచారి గ్రామంలో ప్రజలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అమలు కాని హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. బూటకపు వాగ్దానాలు నమ్మొద్దన్నారు. కూలీలను డబ్బులు పాదయాత్ర చేయించడం ఏంటని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్‌కు రోజురోజుకు ప్రజాదారణ తగ్గుతోందన్నారు. గట్టురావిపాకులలో యువకులు ఆయన సమక్షంలో బీజేపీలో చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నరేంద్రాచారి, బాబుసాగర్, బుచ్చిరెడ్డి, భూషయ్య, కృష్ణయ్య, వెంకటరాములుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ నాయకుల పరామర్శ

తెలకపల్లి: మండలంలోని గడ్డంపల్లి గ్రామానికి చెందిన పరశురాములు ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్నా బీఎస్పీ నాయకులు గడ్డంపల్లిని సందర్శించి బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. మద్దెలబండ సాయిబాబు రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో కొత్తపల్లి కుమార్, సాయిబాబు, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రజాసేవ చేసేందుకే రాజకీయాల్లోకి'



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

తెలకపల్లి: ప్రజాసేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చానని, బతికినన్ని రోజులు ప్రజలతోనే నా జీవితమని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గౌరారంలో ప్రారంభించిన పాదయాత్ర అన్ని గ్రామాల్లో తిరుగుతూ.. ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. శుక్రవారం మండలంలో పాదయాత్ర ముగిసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. నేను ఎమ్మెల్యే కాకముందు పాదయాత్ర చేశానని, ఎమ్మెల్యే అయిన తర్వాత కూడా ప్రజల సంక్షేమం కోసం సమస్యల పరిష్కారం కోసం పాదయాత్ర చేపట్టానని అన్నారు. ఈ సారి గెలిపిస్తే మరిన్ని సేవలు చేస్తానని అన్నారు. ఆయన వెంట బైకాని శ్రీనివాస్‌యాదవ్, జెక్క రఘునందన్‌రెడ్డి, హన్మంతురావు, కొమ్ము మధు, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

ఉప్పునుంతల: మహిళా సంఘాల ద్వార పొందుతున్న శ్రీనిధి, సూక్ష్మ రుణాల ద్వార తమకు అనువైన వ్యాపారంలో పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని డీఆర్‌డీఓ నర్సింగరావు సూచించారు. శుక్రవారం ఉప్పునుంతల మండల కేంద్రంలో శ్రీనిధి, బ్యాంక్ రుణాలతో పూజిత మహిళా సంఘం సభ్యురాలు నుర్జాహన్ నడుపుతున్న కుట్టుమిషన్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. అదేవిధంగా హైందవి మహిళా సంఘం సభ్యురాలు మాధవి నెలకొల్పిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను డీఆర్‌డీఓ ప్రారంభించారు. ఏపీఎం సైదులు, డీపీఎంలు లక్ష్మయ్య, నర్సింహ, ఏపీఎం సైదులు, గ్రామ సంఘం అధ్యక్షురాలు సునిత, సీసీలు మల్లేష్, జైహింద్, అంతయ్య పాల్గొన్నారు.

ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మొద్దు



సీసీరోడ్డు, డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ విప్ బాలరాజు

అచ్చంపేట: వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలు గెలిచేందుకు ఎన్నో జిమ్మిక్కులు, కుట్రలు చేసే అవకాశం ఉందని వారి మాటలు నమ్మొద్దని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కోరారు. శుక్రవారం పట్టణంలోని 8,9,18,19 వార్డుల్లో రూ.కోటి 88 లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్లు, డ్రెయినేజీ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం 18వ వార్డు కౌన్సిలర్ గోపిశెట్టి శివ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్‌ను ఆశీర్వదించాలన్నారు. తొమ్మిళ్లలో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతుబంధు జిల్లా అధ్యక్షుడు పి.మనోహర్, మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహ్మగౌడ్, వైస్ చైర్మన్ శైలజ, మార్కెట్ చైర్మన్ అరుణ, కౌన్సిలర్లు జి.శివ, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు ఏమిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, హుస్సేన్, ఎస్‌కే ఖలీల్, నిజాం, రాఘవులు పాల్గొన్నారు.

ఇష్టానుసారంగా చెట్ల తొలగింపు

బిజినేపల్లి: మండలంలోని వట్టెంలో ఆర్‌అండ్‌బీ అతిథి గృహం చుట్టూ నిర్మించనున్న ప్రహరీ కోసం 10 నుంచి 12 చెట్లు తొలగించేందుకు కాంట్రాక్టర్ అధికారుల అనుమతులు తీసుకొని దాదాపు 30 చెట్లు తొలగించారు. ఈ మేరకు గ్రామస్తులు అటవీశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం అటవీశాఖ బీట్ ఆఫీసర్ సీత సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అదనంగా మరో 13 చెట్లు తొలగించినట్లు గుర్తించారు. అక్కడే ఉన్న ట్రాక్టర్‌ను, జేసీబీ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.

'రాష్ట్రంలో నియంత పాలన'

బల్మూర్: రాష్ట్రంలో నియంత పాలనను సాగనంపుదామని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్‌రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శుక్రవారం నియోజకవర్గ స్థాయి శక్తి కేంద్రల ఇన్‌చార్జ్‌ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణలో కొనసాగిస్తున్న అరాచక కుటుంబ పాలనను ప్రజలకు వివరిస్తూ బీజేపీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ రాగి రామకృష్ణ, అచ్చంపేట అసెంబ్లీ కన్వీనర్ రేణయ్య, పెద్దయ్య పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని తిలక్‌నగర్‌కు చెందిన శంకర్ యాదవ్ శుక్రవారం మృతి చెందారు. అంత్యక్రియల కోసం మిత్ర ఫౌండేషన్ అధ్యక్షుడు చంద్రకాంత్‌రెడ్డి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు.

ప్రభుత్వ పథకాలపై సమీక్ష



చారకొండ: మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీఓ జయసుధ ప్రభుత్వ పథకాలపై ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో సమీక్షించారు. గృహలక్ష్మి, దళితబంధు దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో అర్హులైన వారిని గుర్తించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో ఎంపీఓ వెంకటేష్, పంచాయతీ అధికారులు ఉన్నారు.

విద్యార్థులకు అవగాహన

కందనూలు: ఓటు నమోదుకోసం ఫామ్‌- 6, ఓటర్ హెల్ప్ లైన్ యాప్‌ను ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకొని ఎలా నమోదు చేసుకోవాలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'స్వీప్ టీం' ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ షాజహాన్, జిల్లా స్వీప్ టీం సభ్యులు, అధికారులు ఉన్నారు.

విద్యార్థులకు సన్మానం



అచ్చంపేట రూరల్: గత సంవత్సరం పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పట్టణంలోని భక్తమార్కండేయ శివాలయ ఆవరణలో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు పులిజాల శ్రీనివాసులు, కోట కిషోర్, కోశాధికారి బోడ రవీందర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

కల్వకుర్తిరూరల్: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని తర్నికల్ గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కరపత్రాలను గడప గడపకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వరలక్ష్మి, నాయకులు పవన్‌కుమార్‌రెడ్డి, బాల్‌సాయిలు, జంగయ్య, సత్యం, జంగయ్య, శ్రీశైలం, రాజునాయక్, రంజిత్‌రెడ్డి, ప్రశాంత్, భాస్కర్ పాల్గొన్నారు.

మిస్సింగ్ కేసులు పట్టించుకోరా!

నాగర్‌కర్నూల్‌రూరల్: ఇద్దరు మైనర్ బాలికలు 19 రోజులు కిందట అదృశ్యమైన పోలీసులు పట్టించుకోకపోవడంపై బీఎస్పీ నాయకులు కొత్తపల్లి కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం పార్టీ ఆధ్వర్యంలో తెలకపల్లి మండలం గౌరారం గ్రామాన్ని ఆయన సందర్శించి బాధిత కుటుంబ సభ్యులు కుర్వ నాగరాజు, లక్ష్మీదేవమ్మలను పరామర్శించారు. నాగరాజు, లక్ష్మీదేవి దంపతుల కుమార్తెలు ఇద్దరు మైనర్ బాలికలు గత నెల 20వ తేదీన ఇంటి నుంచి కిరాణం దుకాణానికి వెళ్లి ఎంతకీ తిరిగిరాలేదు. 22వ తేదీన కేసు నమోదు అయిన దర్యాప్తు చేయడంలో పోలీసులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వాపోయారు. ఇప్పటికి వరకు ఆచూకీ లభ్యం కాలేదని పేర్కొన్నారు. ఈ విషయంపై అడిషనల్ ఎస్పీ రామేశ్వరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పృథ్వీరాజు, శివశంకర్, హర్ష, సాయిబాబు, నాగరాజు, రాజేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

అచ్చంపేట రూరల్: ప్రతి ఒక్కరూ సైబర్‌నేరగాళ్లతో జాగ్రత్తగా ఉండాలని సీఐ అనుదీప్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సైబర్ నేరానికి గురైతే టోల్‌ఫ్రీ నెంబర్ 1930కు ఫోన్ చేసి వివరాలు తెలపాలన్నారు. అపరిచితులకు ఓటీపీ నంబర్లు చెప్పొద్దని కోరారు.